తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
03 జూలై 2026
Follow :



# మిడ్జిల్ నుంచి సీఎం పీఠం వరకు

# 2 దశాబ్దాల ప్రస్థానానికి కృతజ్ఞతా వందనం

- జూలై 4న ఊర్కొండపేట అభయాంజనేయస్వామి దర్శనం.. అనంతరం మిడ్జిల్‌లో సభ
- 20 ఏళ్ల ప్రజాప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ తొలి రాజకీయ సహచరులు, ప్రజలతో ఆత్మీయ భేటీ
- గోపాల్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణతో పాటు భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగం
- సీఎం పర్యటనతో ఊర్కొండపేట అభయాంజనేయస్వామి ఆలయానికి రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు ఊతం

**'నా తొలి గెలుపు... మీ ఆశీర్వాదం... నేటి ముఖ్యమంత్రి పదవి.. మీ నమ్మకానికి ప్రతిఫలం' అనే భావంతో రాజకీయంగా తనను తీర్చిదిద్దిన మిడ్జిల్ గడ్డకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి చేరుకుంటున్నారు. రెండు దశాబ్దాల ప్రజాప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ జూలై 4న కృతజ్ఞతా వందన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.**



పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత పాదయాత్రలో భాగంగా ఆంజనేయ స్వామి దర్శనం

**ఉర్కొండ, జూలై 02 (జనంసాక్షి)**

నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట గ్రామంలో వెలసిన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయానికి జులై 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. ప్రజాప్రతినిధిగా తన తొలి అడుగుకు మద్దతిచ్చి గెలిపించిన మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలపాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. మిడ్జిల్ జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా రేవంత్ రెడ్డి ఎన్నికై జులై 4 నాటికి 20 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈ సందర్భాన్ని సాధారణ రాజకీయ కార్యక్రమంగా కాకుండా కృతజ్ఞతా వందన సభగా నిర్వహించాలని ఆయన తాజాగా నిర్ణయించారు.

2006లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మిడ్జిల్ మండల జడ్పీటీసీ సభ్యుడిగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి తొలిసారి ప్రజాప్రతినిధిగా ఆయన విజయం సాధించారు. ఆ గెలుపే ఆయన రాజకీయ జీవితానికి బలమైన పునాది వేసింది. ఆ తర్వాత ఎమ్మెల్సీగా, కొడంగల్ ఎమ్మెల్యేగా, మల్కాజిగిరి ఎంపీగా, ముఖ్యమంత్రిగా అంచెలంచెలుగా ఎదిగారు. ఈ ప్రయాణంలో తనను ప్రజాప్రతినిధిగా తొలిసారి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవాలనే భావనతోనే జూలై 04 న పర్య టనకు సీఎం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. "మీ బిడ్డను.. మళ్లీ వస్తున్నా. మీ ఆశీర్వాదం, ఆదరణతోనే రాష్ట్రానికి సేవ చేసే అవకాశం వచ్చింది" అనే భావంతో మిడ్జిల్ ప్రజల ముందుకు వెళ్లనున్నారని వివరించారు. ఈ పర్యటనలో సీఎం ముందుగా ఊరుకొండపేట శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం తన తొలి రాజకీయ ప్రయాణంలో వెంట నడిచిన అనుచరులు, ఆత్మీయులు, ముఖ్య నేతలు, ఆనాటి పెద్దలకు ఏర్పాటుచేసే 'ఆత్మీయ విందు'లో మద్యాహ్న భోజనం చేస్తారు. మిడ్జిల్ సమీపంలో ఆనాటి లీడర్ గోపాల్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలను ఆవిష్కరించి బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడనున్నారు.



కార్యకర్తలు విద్యార్థి దశలో ప్రజా కార్యక్రమాల్లో చురుకుగా ఉన్న రేవంత్ రెడ్డి . ప్రత్యక్ష రాజకీయాల్లో తొలి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగానే పోటీచేశారు. మిడ్జిల్ జడ్పీటీసీ సభ్యుడిగా, తర్వాత 2007లో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ స్వతంత్ర అభ్యర్థిగానే విజయం సాధించారు. తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి కొడంగల్ నుంచి 2009, 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం 2019లో కాంగ్రెస్ తరపున మల్కాజిగిరి ఎంపీగా గెలిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. తర్వాత పీసీసీ అధ్యక్షుడిగా పార్టీని నడిపించి, 2023 లో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ మొత్తం ప్రయాణా నికి మిడ్జిల్ తొలివేదిక అయినందున తన 20 ఏళ్ల ప్రజాప్రస్థానం ప్రారంభమైన నేలపై ప్రజల సమక్షంలో కృతజ్ఞతలు తెలిపి గుర్తుచేసుకోవా లని నిర్ణయించారు.

### ముఖ్యమంత్రి రాకతో అభయుడి ఆలయానికి మహర్దశ

ఊర్కొండ మండలం, ఊర్కొండపేట శివారులో వెలసిన శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం అతి పురాతనమైనది. ఇక్కడ ప్రతినిత్యం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతుంటాయి. కోదాడ -జడ్చర్ల ప్రధాన రహదారి (167 జాతీయ రహదారి) పై ఊర్కొండ గేటు నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఊర్కొండపేట శివారులో దేవాలయం ఉంది. స్వామివారి దర్శనం కోసం ప్రతీ మంగళ, గురు, శనివారాలు భక్తులు తండోపతండాలుగా తరలి వస్తుంటారు. వారికి కనీస వసతులు లేక ఇబ్బంది పడు తున్నారు. రాత్రి గుడి దగ్గర నిద్ర చేసేవారికి మరుగు దొడ్లు, స్నానపుగదులు లేక అవస్త పడుతున్నారు.

### సీఎం రాకతో తొలగనున్న సమస్యలు

సీఎం రేవంత్ రెడ్డి 2006లో ఉమ్మడి మిడ్జిల్ మండలం జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేసేముందు ఊర్కొండ పేట అభయాంజనేయ స్వామిని దర్శించుకొని నామినేషన్ వేశారు. ఇలా ఆయన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీగా, కొడంగల్ ఎమ్మెల్యే స్థానానికి మొదటిసారి పోటీ చేసినప్పటి నుండి స్వామి వారిని దర్శించుకొని నామినేషన్ వేసేందుకు వెళ్లేవారు.

ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ నెల 4న శనివారం స్వామివారి దర్శనం కోసం వస్తుండటంతో భక్తులు, నాయకులు తన అనచరులు ఎంతో సంబుర పడుతు న్నారు.. అంతేకాకుండా ఆలయ అభివృద్ధికి సుమారు రూ.10కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు దేవదాయ, ధర్మాదాయశాఖ అధికారులు తెలిపారు. అభయాంజనేయస్వామి ఆలయ ముఖద్వారంలో సింధూర గణపతి ఆలయ నిర్మాణానికి రూ.26 లక్షలు, కొనేరు నిర్మాణానికి రూ.50 లక్షలు, ఆలయంలో భక్తుల సౌకర్యం కోసం రూ.20 లక్షలు, నవగ్రహాల మండపం కోసం రూ. 6 లక్షలు, కేశకండనశాలకు కోటి, రెండు ట్యాం కుల నిర్మాణానికి రూ.95 లక్షలు, వ్రతాల మండపానికి 120 కోట్లు, శివాలయం అభివృద్ధికి రూ.30 లక్షలు, ఆ న్నదాన సత్రానికి రూ. 70 లక్షలు, స్వామివారి కోనేరుకు వెళ్లడానికి ఘాటురోడ్డు నిర్మాణం కోసం రూ.2 కోట్లు ఇత రత్ర చిన్నా పనులకు మొత్తం కలిపి పది కోట్లు మంజూరు చేయనునట్లు అధికారులు తెలిపారు.



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
03, జూలై, 2026

# జిల్లా చరిత్రలో రికార్డు స్థాయి ధాన్యం కొనుగోలు



**- జిల్లాలో జొన్నలు కొనుగోలు చేస్తాం**
**- ధాన్యం కొనుగోళ్లలో మీడియా పాత్ర అమోఘం మీడియా సూచనలు, సలహాలు పాటించాం**
**- జిల్లాలో సంపూర్ణంగా ధాన్యం కొనుగోళ్లు**
**- ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే లక్ష మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు**
**- జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ**
**- రైతుల అకౌంట్లలో రూ 1005.66 కోట్ల రూపాయలు జమ**
**- 101,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ బ్యూరో చీఫ్, జులై 2 (జనంసాక్షి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేశామని... రాష్ట్రంలో ధాన్యం కొనుగోలులో జిల్లా ఎనిమిదవ స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు విజయవంతం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లా చరిత్రలో జిల్లాలో రికార్డుస్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామన్నారు. సంపూర్ణంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామన్నారు. ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే 1.08 లక్షల మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు పండించారని, జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి అయిందన్నారు.

రైతుల అకౌంట్లలో రూ.1005.66 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. 1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ చేసి ఏప్రిల్ 08న ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు జూన్ 27వ తేదికి



పూర్తి చేశామన్నారు. జిల్లాలో మొత్తం 533 ధాన్యం కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేశారు. పీఏసీఎస్-305, ఐకేపీ-185, డీసీఎంఎస్- 43 కేంద్రాల్లో కొనుగోలు జరిపామన్నారు.

**జొన్నలు కొనుగోలు చేస్తాం...**

జిల్లాలో జొన్న రైతులు ఎలాంటి ఆందోళన గురి కావద్దని, జొన్నల కొనుగోళ్ల గురించి సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచిం చారు. శుభ్రంగా ఉన్న జొన్నల్ని కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3609 ముందు రైతుల నుండి 6347 మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా సివిల్ సప్లై అధికారి పి. నిత్యానందశీ, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్ ,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు, డిపిఆర్ఓ రామచంద్రరాజు, పాత్రి కేయులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**ఉర్కొండ జూలై 02,( జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సందర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఎర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 4వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండల పరిధిలోని ఉరుకొండపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్తో కలిసి ఉరుకొండపేటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న నూతన హెలిప్యాడ్ నిర్మాణ పనులను కలెక్టర్, ఎస్పీ అధికారులతో కలిసి పరిశీలించి సంబంధిత



శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుంచి ఆలయానికి ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గం, భద్రతా ఏర్పాట్లు, ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఆనంతరం ఆలయ ఈవో, అర్చకులతో సమావేశమైన కలెక్టర్, ముఖ్యమంత్రి నిర్వహించే ప్రత్యేక పూజలు, ప్రదక్షిణలు, పూర్ణకుంభస్వాగతం, దర్శన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అరుణ రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, ఎమ్మార్వో యూసుఫ్ అలీ, కల్వకుర్తి డి.ఎస్.పి, సీఐ భీమ్ కుమార్, ఎస్సై రమాదేవి,ఆలయ ఈవో సత్య చంద్రా రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి వేతనాలపై తెలంగాణకు కేంద్రం అన్యాయం

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎస్ అజయ్**




**అమరచింత జూలై 2(జనం సాక్షి):** ఉపాధి హామీ వేతనాలపై కేంద్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నదని వ్యవసాయకార్మిక సంఘశీ వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్. అజయ్ అమరచింత లొగురువారం నాడు జి యస్. భవనం లొ జరిగిన విలేకరుల సమావేశం లొ ఆయన మాట్లాడుతు. 2026-27.సంవత్సరశీ కు ఉపాధి కార్మికుల వేతనాలను కేంద్రం గెజిట్ ద్వారా ప్రకటించారని గుర్తు చెశారు తెలంగాణ లొఅతి తక్కువగా 307నుంచి 308కి ఒక్కరూపాయి మాత్రమే పెంచారని ఆంధ్రప్రదేశ్ లొ 307నుంచి 312కు హర్యానా లొ అత్యంత ఎక్కువ గా 409కి పెంచారాని విమర్శించ్చారు. కేరళ లొ 401.కర్ణాటక 382.పంజాబ్ 360. తమిళనాడులొ 345.కు పెంచా రని వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ఘర్ అండ్ అజివిక కమిషన్. వీబిజిరాంజీ 18-12-2025న పార్లమెంట్ అమోదించిన బిజెపి మహాత్మా పేరును ఉపాధి నుంచి తొలగించడం అన్నాయశీ అని దుయ్య బట్టారు.

# గురుకులాల్లో పార్ట్‌టైం టీచర్ల నియామకం

**- జిల్లా సమన్వయ అధికారి జి.కల్పన**

**సంగారెడ్డి బ్యూరో, జూలై 2(జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పరిధిలోని 12 గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి పార్ట్‌టైం టీచర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి జి. కల్పన తెలిపారు. చిట్కుల్, ఇస్నాపూర్, ఆందోల్, రంజోల్, రాయికోడ్ బాలికల గురుకుల పాఠశాలలు, అంబేద్కర్ కళాశాల, హత్నూర, కొండాపూర్, నారాయణఖేడ్, నల్లవాగు, సింగూర్, న్యాల్కల్ బాలుర గురుకుల పాఠశాలల్లో నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీ, స్పెషల్ టీచర్ పోస్టులకు సంబంధిత విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు జూలై 7 సాయంత్రం 4 గంటలలోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అభ్యర్థుల డెమో తరగతులు జూలై 8 ఉదయం 10 గంటలకు చిట్కుల్‌లోని జిల్లా సమన్వయ అధికారి కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, విద్యా ధ్రువపత్రాలు, అనుభవ పత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో హాజరుకావాలని సూచించారు. నెలవారీ గౌరవ వేతనంగా జూనియర్ లెక్చరర్‌కు రూ.23,400, పీజీటీ, టీజీటీలకు రూ.18,200, స్పెషల్ టీచర్లకు రూ.14,200 చెల్లించనున్నట్లు వెల్లడించారు. వివరాలకు చిట్కుల్‌లోని జిల్లా సమన్వయ అధికారి కార్యాలయం లేదా 9704550253 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# అక్రమ ఇసుక రవాణాపై బెజ్జంకి పోలీసుల ఉక్కుపాదం

**- ఇసుకతో పాటు బడా దోస్త్ వాహనం స్వాధీనం**
**- డ్రైవర్, యజమానిపై కేసు నమోదు**

**బెజ్జంకి,జూలై 2,(జనంసాక్షి):** మండలంలోని తోటపల్లి గ్రామ బస్‌స్టాప్ స్టేజ్ రహదారిపై గురువారం సాయంత్రం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న బడా దోస్త్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళితే రేణికుంట వైపు నుంచి సిద్దిపేటకు వెళ్తున్న అశోక్ లేలాండ్ బడా దోస్త్ (టీస్12 యూడి6671) వాహనాన్ని అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేయగా, ప్రభుత్వ అనుమతులు లేకుండా




ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. విచారణలో వాహనాన్ని కనగండ్ల రంజిత్ (29), ముత్తన్నపేట గ్రామం,బెజ్జంకి మండలం నడుపుతున్నట్లు,వాహన యజమాని కూర అనిల్ కుమార్ (59) అల్లీపూర్ గ్రామం, చిన్నకోడూరు మండలం అని తేలింది.రేణికుంట గ్రామ పరిధిలోని మొయతుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుక తవ్వి రవాణా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.దీంతో ఇసుకతో కూడిన వాహనాన్ని స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తోట. తిరుపతి తెలిపారు.

# కవిత అరెస్టు అమానుషం : నెమలికొండ వేణుమాధవ్



**సదాశివపేట జూలై 2(జనంసాక్షి):** తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్టు అమానుషమని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు నెమలి కొండ వేణుమాధవ్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇంటిస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ భగాయత్‌లో గురువారం నిర్వహించిన భూ పోరాట కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు కవిత హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్ఠ, బతుకమ్మ ఊరేగింపు శాంతియుతంగా కొనసాగుతుండగా పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా అభ్యంతరకరమని పేర్కొన్నారు.

మహిళా నాయకురాలైన కవితని బలవంతంగా బండరాళ్లపైకి తోసివేయడం, కారు డోర్ వైపు నెట్టడం వంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలను అవమానించేలా ఉన్నాయని వేణుమాధవ్ అన్నారు. ఈ ఘటనలో పలువురు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు గాయపడడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలపై శాంతియుతంగా పోరాటం చేసే హక్కును కాలరాయడం తగదని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, అదే ఉద్యమకారులపై బలప్రయోగం చేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, గాయపడిన నాయకులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ ప్రభుత్వం వ్యవహరించాలని నెమలికొండ వేణుమాధవ్ డిమాండ్ చేశారు.

# శ్రీరంగనాయక స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**శ్రీరంగాపూర్, జూలై 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని గురువారం తన కుటుంబ సభ్యులతో కలిసి వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్‌లోని ప్రసిద్ధ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాయక స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ మొక్కలను అందజేసి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు, సిబ్బంది మంగళవాయిద్యాల నడుమ సాంప్రదాయబద్ధంగా ఆలయంలోకి ఆహ్వానించారు. ఆలయంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలతో ప్రత్యేక ఆశీర్వాదం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.

తదనంతరం ఆలయ పరిసరాలను సందర్శించి అక్కడి సహజ సౌందర్యాన్ని వీక్షించారు. ఆలయంలోని మ్యూజియంను సందర్శించి అక్కడ ప్రదర్శించిన చారిత్రక చిత్రాలు, కళాఖండాలను ఆసక్తిగా పరిశీలించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి జిల్లా మాజీ డిసిసిబి



అధ్యక్షుడు మరియు శ్రీ రంగాపూర్ మాజీ జడ్పిటిసి రాజేందర్ ప్రసాద్ యాదవ్ స్థానిక సర్పంచ్ మద్దిలేటి, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, విష్ణు నారాయణ, కన్నయ్య అర్చకులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన లోపం

**- ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్**

**ఉప్పునుంతల, జూలై 2 (జనంసాక్షి):**
నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల వ్యాప్తంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమం కొనసాగుతున్నప్పటికీ, విస్తృత ప్రచారం లేకపోవడంతో ప్రజల్లో సందేహాలు,ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న సిబ్బంది వాటిని నింపి ఇవ్వాలని కోరుతున్నప్పటికీ, వాటి ఉద్దేశం, నింపే విధానం, జత చేయాల్సిన పత్రాలపై చాలామందికి స్పష్టమైన అవగాహన లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యులు, వృద్ధులు, ఒంటరిగా నివసించే వారు ఫారాలు ఎలా నింపాలో తెలియక ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. వివరాలు అర్థం కాకపోవడంతో అనేక కుటుంబాల్లో ఫారాలు నింపకుండా ఇళ్లలోనే ఉండిపోతున్నాయని స్థానికులు అంటున్నారు. దీంతో ఓటరు నమోదు ప్రక్రియపై అనవసరమైన అయోమయం నెలకొంటోందని అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం గ్రామాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు కనిపించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. మైక్ ప్రకటనలు, గ్రామ సభలు, పోస్టర్లు, కరపత్రాలు, ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహిస్తే ప్రజలకు పూర్తి సమాచారం చేరుతుందని సూచిస్తున్నారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు కూడా ఫారం నింపాలా? ఏ పత్రాలు జత చేయాలి? ఎక్కడ సమర్పించాలి?




వంటి ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు అందకపోవడంతో సందేహాలు మరింత పెరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి, ఫారాలు నింపడంలో ప్రజలకు ప్రత్యక్షంగా సహాయం అందించాలని ప్రజలు కోరుతున్నారు. హెల్ప్‌డెస్క్‌ల ద్వారా అవసరమైన పత్రాల వివరాలు తెలియజేయడంతో పాటు, నిరక్షరాస్యులు, వృద్ధులకు ఫారాలు నింపడంలో సహకారం అందిస్తే ప్రక్రియ మరింత సులభంగా సాగుతుందని అభిప్రాయపడుతున్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు కావడంతో, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎవరూ ఇబ్బందులు పడకుండా ఎన్నికల యంత్రాంగం విస్తృత ప్రచారం చేపట్టడంతో పాటు ప్రజల సందేహాలను వెంటనే నివృత్తి చేసే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆపదలో మహిళలకు షీ టీమ్ అండ : షీ టీమ్ పోలీసులు

**నారాయణపేట జూలై 2(జనంసాక్షి):**
మహిళలకు,బాలికలకు షి టీం పోలీసులు అండగా ఉంటారని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ పోలీసులు సామాజిక అంశాలు,మహిళల భద్రత, చట్టపరమైన రక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల నివారణ, వేధింపులపై ఫిర్యాదు చేసే విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు కవిత, జ్యోతిలు మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు తెలంగాణ పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాఠశాలలు, కళాశాలలు, బహిరంగ ప్రదేశాలు, సామాజిక మాధ్యమాల్లో ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు.




ఎవరైనా ఈవ్ టీజింగ్, వెంటపడటం, అసభ్యకరంగా మాట్లాడటం,సోషల్ మీడియాలో వేధించడం, అసభ్య సందేశాలు పంపడం లేదా ఇతర రూపాల్లో ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే షీ టీమ్ మొబైల్ నంబర్ 8712670398కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియో గించాలని సూచించారు.

అలాగే అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కుటుంబ సభ్యులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెనప్ప, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తాటిపాముల గ్రామంలో ఘనంగా పెద్దమ్మ గుడి పునర్నిర్మాణ కార్యక్రమం

**- పాల్గొన్న పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**



**శ్రీరంగాపూర్, జూలై 2 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ గుడి పునర్ నిర్మాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నరు . ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మరియు శ్రీరంగాపూర్ మండల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హిమాబిందు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవత ఆలయ అభివృద్ధికి గ్రామ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికంగా గెలుస్తాయని పేర్కొన్నారు ప్రజలందరూ ఐక్యమత్యంతో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మరియు ఎస్సై సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హిమబిందు ను వారు శాలువాతో సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిరీష కాంగ్రెస్ పార్టీ నాయకులు బి రాముల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈ రామన్ గౌడ్, మాలపల్లి సురేందర్ గౌడ్, బున్యాదిపూర్ వెంకటేష్ సాగర్,కురుమయ్య, బజారయ్యా, జెసిపి ఎల్ల స్వామి, వడ్డే వెంకయ్య, ఏఎస్ఐ మన్యపు రెడ్డి, భగీరథ, శ్రీనివాసులు, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు యువకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తాటిపాముల గ్రామంలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ ఎస్ఐ హిమబిందు



**శ్రీరంగాపూర్, జూలై 2 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలో తాటిపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుసా రాజా గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమం పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ఎస్ఐ హిమబిందు ముఖ్య అతిథులుగా హాజరై గురువ యజమానులను శాల్లోతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కొత్త ఇంటిలో కుటుంబ సభ్యుల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్య సంపదలతో జీవించాలని ఆక్రమించారు అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని గృహప్రవేశ వేడుకలను పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ బి రాములు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈ రామన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎస్ సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, రణధీర్ రెడ్డి ,పెంచికలపాడు మాజీ సర్పంచ్ గోవింద నాయుడు, కురుమయ్య,తిరుపతిరెడ్డి, మోహన్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్ భాస్కర్ గౌడ్,ఎం వెంకటస్వామి యాదవ్, వీరస్వామి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య జన్మదిన వేడుకలు

**మక్తల్, జూలై 02 (జనంసాక్షి):** బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య జన్మదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో కొండయ్య కుటుంబ సభ్యులు వైష్ణవి శ్రవణ్ కుమార్, జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్, కల్లూరి నాగప్ప, మల్లికార్జున్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జయానంద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నల్లె నర్సప్ప, మాధ్వార్ సర్పంచు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పీకే నరసింహ, సత్యమ్మ, చిట్యాల లక్ష్మణ్, విద్యాసాగర్, ప్రతాప్ రెడ్డి, సుకన్య శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్, లింగం, బిజెవైఎం నాయకులు మంజునాథ్, శివరాములు, విద్యాసాగర్, బ్యాటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న నాగర్‌కర్నూలులో ఉచిత కంటి చికిత్స శిబిరం



నాగర్‌కర్నూల్, జూలై 2 (జనంసాక్షి): జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డు లో గల శోభ ఆప్టికల్ లో ఈనెల 8న బుధవారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాల మైదానంలో సాధన... రాష్ట్రస్థాయికి దూసుకెళ్లిన చరణ్య



గోపాలపేట, జూలై 2 (జనంసాక్షి): ప్రైవేట్ పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తూ, ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో క్రమం తప్పకుండా సాధన చేసిన గోపాలపేటకు చెందిన విద్యార్థిని చరణ్య రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికై మండలానికి గర్వకారణంగా నిలిచింది. జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన చరణ్యకు జూలై 3, 4, 5 తేదీల్లో నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనే అవకాశం లభించినట్లు పీడీ సురేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాల మైదానంలో అందుబాటులో ఉన్న క్రీడా వసతులను సద్వినియోగం చేసుకుంటూ సాధన చేయడం ఆమె విజయానికి బలంగా నిలిచిందన్నారు. చరణ్య విజయానికి సీనియర్ క్రీడాకారులు సందీప్, రవి అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం కూడా ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ చరణ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని గ్రామస్థులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీడీ సురేందర్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు సందీప్, రవి చరణ్యకు అభినందనలు తెలియజేసి రాష్ట్రస్థాయిలో విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పద్మ వేంకటేశ్వర రెడ్డి



ధరూర్ జూలై 2 (జనంసాక్షి); జాంపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మ వేంకటేశ్వర రెడ్డి హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరివెంట మల్లేష్, వేణు,వెంకటన్న తదితరులు ఉన్నారు.

## ఎక్కడికక్కడే టిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

**- అరెస్టులను ఖండించిన జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల**



నారాయణపేట, జూలై 2(జనంసాక్షి): ఉప్పల్ భగాయత్ ముట్టడికి టిఆర్ఎస్ అధినేత్రి కే.కవిత ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమానికి నారాయణపేట జిల్లా వ్యాప్తంగా వెళుతున్న టిఆర్ఎస్ నాయకులను గురువారం తెల్లవారు జామున ఎక్కడికక్కడే పోలీసులు అరెస్ట్ చేశారు. నారాయణపేట పట్టణ అధ్యక్షుడు చంద్రు ముదిరాజ్,మండల నాయకుడు అపిరెడ్డిపల్లి రాజు,దామరగిద్ద మండల నాయకులు నారాయణరెడ్డి,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,కొత్తపల్లి మండల అధ్యక్షుడు శివశంకర్‌లను పోలీసులు అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఈ అక్రమ అరెస్టులను టి ఆర్ ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.హైదరాబాద్ తెలంగాణ సెక్రెటేరియట్ దగ్గర తెరాస జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్,పల్లెబండ నర్సిములు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడే వారిని ఇలా అరెస్టు దారుణమని అన్నారు. ఉప్పల్ భాగయిత్ ని ముట్టడించి తీరుతం,ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాడుతం అన్నారు. ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాడుతామని అరెస్టు చేసిన తెరాస నాయకులను పోలీస్‌లు వెంటనే బేషరతుగా విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.

# దేవరకద్రలో నూతన న్యాయస్థానం భవనం ప్రారంభం





దేవరకద్ర, జూలై 2 (జనంసాక్షి): మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయస్థానం భవనాన్ని గురువారం తెలంగాణ హైకోర్టు మహబూబ్‌నగర్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి న్యాయమూర్తి ఎన్.వి. శ్రావణ్ కుమార్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవితో కలిసి హైదరాబాద్ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం స్థానికంగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం. ప్రేమలత, దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి నూతన న్యాయస్థానం భవనాన్ని ప్రారంభించారు. దేవరకద్రతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. కొత్త న్యాయస్థానం అందుబాటులోకి రావడంతో కేసుల విచారణ వేగవంతం కావడంతో పాటు ప్రజలకు సమయపాలనతో కూడిన న్యాయ సేవలు అందనున్నాయని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి స్థానికంగానే న్యాయ సేవలు పొందే అవకాశం కలగడం వల్ల ప్రజలకు సమయం, వ్యయం ఆదా కానుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి ఇందిర, వివిధ శాఖల అధికారులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకొండలో ఉపాధి హామీ పనుల పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**- కూలీలతో నేరుగా మాట్లాడిన కలెక్టర్**



దేవరకద్ర, జూలై 2 (జనంసాక్షి): జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం దేవరకద్ర మండలంలోని గురుకొండ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్.) కింద కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వుతున్న ఉపాధి కూలీలతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో గుంతను ఎంత లోతుగా తవ్వుతున్నారు, ఒక్కో కార్మికుడు రోజుకు ఎన్ని గుంతలు తవ్వుతున్నారు, వారికి క్రమం తప్పకుండా పని లభిస్తోందా లేదా, అనే విషయాలను వారికి అడిగి తెలుసుకున్నారు. అలాగే కూలీలకు వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా అనే అంశాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించడంతో పాటు కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎం.పి.డి.ఓ, తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి





తూప్రాన్, జూలై 2(జనంసాక్షి): ప్రతిఒక్కరు ఇంటి పరిసరాలు పరిశుభ్రత ఎక్కడ నీరు నిలువ ఉండకుండా చూడాలని తూప్రాన్ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బొడ్డు జోష్నా వేణు తెలిపారు తూప్రాన్ మున్సిపాలిటీ లోని 16వ వార్డు లో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం పాల్గొని వార్డు ప్రజలకు పలు సూచనలు చేశారు వర్షాకాలం వచ్చినందున రోగాలు వ్యాపించే అవకాశం ఉందని పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని ఎక్కడ నీరు నిలువ ఉండకుండా చూడాలని కోరారు . 16 వార్డులో పేరుకు పోయిన చెత్తను తొలగించి, అండర్ డ్రైనేజీ కాలువలు మాన్హోల్స్ క్లీన్ చేయించారు. వీధిలైట్లు రిపేర్ చేసి, వార్డు లోని ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు లోని సమస్యలను సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి తక్షణం పరిష్కరించడం జరిగింది. వర్షాకాలం సమీపించిన సందర్భంగా ప్రజలందరూ మీ పరిసరాల్లో నిలువ చేసిన నీరు ఉండ కుండ చూసుకోవాలని దోమల నియంత్రణ, రోగాల పట్ల అప్రమత్తంగా వుండాలని కోరారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ ఎన్విరాల్ మెంటల్ ఇంజినీర్ మధు మున్సిపల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఇర్ఫాన్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జోగిపేట చేనేత సహకార సంఘం ఎన్నికల్లో తొలిరోజు సందడి..

**- తొలిరోజు 4 నామినేషన్లు.. నేతన్న బిడ్డల జోరు**
**- మెట్టు రమేష్, చిట్యాల మధు నామినేషన్ దాఖలు**
**- కుల పెద్దల ఓటర్ల ఆశీస్సులు మాపై ఉండాలి**

జోగిపేట, జూలై2(జనంసాక్షి): జోగిపేట చేనేత సహకార విక్రయ ఉత్పత్తి సంఘం ఎన్నికల నామినేషన్ల పర్వం గురువారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ నెల 10వ తేదీన జరగనున్న ఎన్నికలకు గాను తొలిరోజు నామినేషన్ల స్వీకరణ జరిగింది.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అధికారులు నామినేషన్ దరఖాస్తులను స్వీకరించారు. మొదటి రోజు ముగిసేసరికి మొత్తం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల అధికారి విజరాత్ అలీ తెలిపారు.

**నేతన్న వారసులు బరిలో..**

తొలిరోజు నామినేషన్లలో చేనేత కార్మిక కుటుంబాల వారసులే ముందుండడం విశేషం.సంఘంలో గత 35 సంవత్సరాలకు పైగా చేనేత కార్మికులుగా పనిచేస్తున్న మెట్టు మల్లమ్మ - వెంకటేశం దంపతుల కుమారుడు మెట్టు రమేష్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు.అనంతరం, ఇదే సంఘంలో గతంలో సంఘ అధ్యక్షుడిగా వ్యవహరించి, కుల పెద్దమనిషిగా కొనసాగిన కీర్తిశేషులు చిట్యాల పెంటయ్య కుమారుడు చిట్యాల మధు సైతం తన నామినేషన్ దాఖలు చేశారు.ఇద్దరు నేతన్న బిడ్డలు బరిలోకి దిగడంతో సంఘ ఎన్నికల్లో ఆసక్తి నెలకొంది. నేతన్నల బిడ్డలు బరిలోకి దిగడంతో జోగిపేట చేనేత సంఘ ఎన్నికల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. కార్మిక కుటుంబాల నుంచి వచ్చిన ఈ యువ నాయకత్వం, పాత అధ్యక్షులకు ఏమాత్రం తీసిపోని దీటైన పోటీ ఇవ్వనుందని సంఘ సభ్యులు చర్చించుకుంటున్నారు.నామినేషన్ల గడువు కొనసాగుతుండడంతో మరిన్ని నామినేషన్లు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు."మగ్గం ముందు పుట్టి, మగ్గం కష్టం తెలిసిన బిడ్డలం. కార్మికుల చెమట విలువ మాకు తెలుసు. పాత అధ్యక్షుల హయాంలో మిగిలిపోయిన సమస్యలకు పరిష్కారం చూపి, చేనేత సంఘాన్ని లాభాల బాట పట్టించడమే మా లక్ష్యం" అని నామినేషన్ అనంతరం వారు తెలిపారు.

# డిండి ప్రాజెక్టు కుడికాలువ ద్వారా సాగునీటి విడుదల

**- ఆయకట్టు రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది**
**- రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**ఉప్పునుంతల, జూలై 2 (జనంసాక్షి):** అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలోని లతీపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న డిండి ప్రాజెక్టు రిజర్వాయర్ కుడికాలువ ద్వారా వానాకాలం పంటల సాగు కోసం గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే చేతుల మీదుగా కుడికాలువ (జపాన్ కాల్వ) ద్వారా రైతులు, ప్రజా ప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజల హర్షధ్వానాల మధ్య నీటిని విడుదల చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...** రైతుల సంక్షేమమే అధికార కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. వానాకాలం పంటల సాగుకు అవసరమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో డిండి ప్రాజెక్టు కుడికాలువ ద్వారా సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. ఈ నీటి విడుదలతో లతీపూర్, గువ్వలోనిపల్లి, పెనిమిల్ల గ్రామాల ఆయకట్టు రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. డిండి ప్రాజెక్టు చరిత్రను ప్రస్తావిస్తూ, నిజాం నవాబు పాలనలో ప్రజల అవసరాలు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని 1941లో రూ.41 లక్షల 80 వేల వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించి, 1943లో సాగులోకి తీసుకువచ్చారని వివరించారు. ప్రాజెక్టు అంచనా వ్యయంలో మిగిలిన నిధులతో బాపనుకుంట, చంద్రసాగర్ రిజర్వాయర్లతో పాటు విశ్రాంతి భవనాన్ని కూడా నిర్మించడం జరిగిందని గుర్తుచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రతి గ్రామానికి సాగునీరు, తాగునీరు అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని తెలిపారు. డిండి రిజర్వాయర్ పరిధిలోని ఉప్పునుంతల మండల రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా కాలువల మరమ్మతుల కోసం రూ.35 లక్షలు మంజూరు చేసి పనులు పూర్తి చేయించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

**- జిల్లా కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట బ్యూరో, జూలై 2 (జనంసాక్షి):** జిల్లాలో యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. ఇటీవల చేర్యాల మండలంలో శ్రీసాయి శివ ఫెర్టిలైజర్ సేల్స్ షాప్ లో యూరియా సరఫరాలో కొంత అక్రమాలు జరిగినట్టు దృష్టికి రావడం జరిగిందని వెంటనే జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా ఎంక్వయిరీ చేసినప్పుడు ప్రాథమిక ఎంక్వయిరీ రిపోర్టులో శ్రీ సాయి శివ ఫెర్టిలైజర్ సేల్స్ షాప్ అతను సందీప్ రెడ్డి ఈ పాస్ మిషన్ ద్వారా హోల్సేల్ డీలర్స్ నుంచి 6429 బ్యాగుల యూరియాని తీసుకొని దానిని కన్ఫర్మేషన్ చేయకుండా అక్రమంగా ఇతనే రైతుల పేర్లను రైతుల ఆధార్ కార్డు ఆధారంగా తీసుకొని సేల్ చేసినట్టు చూపించి అక్రమాలకు పాల్పడినట్టు తెలిసిందని అన్నారు. ఈ విధంగా యూరియాను మిస్‌యుస్ చేశారు కాబట్టి ఇతనిపై వెంటనే ఎంక్వయిరీ చేసి పోలీస్ కేసు నమోదు చేయడంతో వెంటనే అతన్ని పోలీసులు అరెస్టు చేశారన్నారు. అలాగే అతని లైసెన్సును కూడా వ్యవసాయ శాఖ రద్దు చేసిందని తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని శ్రీఆంజనేయ ఫర్టిలైజర్స్, శ్రీగణేష్ ట్రేడర్స్ హోల్‌సేల్ డీలర్ల నుండి ఇతనికి యూరియా బ్యాగులను సప్లై చేయడం జరిగిందని, ప్రాథమిక విచారణలో వీరు సప్లై చేసిన యూరియా మిస్‌యూస్ అయింది కాబట్టి మరు ఇందులో ఇన్వాల్వ్ అయి ఉన్నారు కాబట్టి ఈ రెండు షాపులు శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ మరియు శ్రీగణేష్ ట్రేడర్స్‌ల లైసెన్స్‌లను వ్యవసాయ శాఖ డైరెక్టర్ రద్దు చేశారని తెలిపారు.

అదేవిధంగా యూరియా డైవర్షన్ జరుగుతున్న, అక్రమాలు జరుగుతున్న చేర్యాల మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ స్వామి సరిగా పర్యవేక్షణ చేయకపోవడం మూలంగా వెంటనే అతని విధుల్లో నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ యూరియా మిస్ యూస్ సంఘటనలో ప్రమేయం ఉన్న ఇతరుల గురించి కూడా ఎంక్వయిరీ చేస్తున్నామని గుర్తించిన తర్వాత వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూరియా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి రైతులకు సబ్సిడీతో పంపిణీ చేసేందుకు వస్తుందని, ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం యూరియా అక్రమ సరఫరాకు ఎవరు పాల్పడిన, యూరియా అక్రమాలకు పాల్పడిన వారి పైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి అధికారం ఉందని కాబట్టి జిల్లాలో ఎలాంటి యూరియా అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మనస్థాపంతో మహిళ ఆత్మహత్య



**కొల్చారం, జూలై 2(జనంసాక్షి):** మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన ఎండుగుల విజయమ్మ (59) కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో మతిస్థిమితం సరిగా ఉండేది కాదని కొన్ని రోజుల నుండి ఆసుపత్రిలో చూపించిన మంచిగా కాలేదని మృతురాలి భర్త ఎండుగుల రాములు తెలిపారు. తనలో తాను బాధపడుతుండేది గత వారం రోజుల నుండి బీపీ ఎక్కువ అయి ఆరోగ్యం బాగా లేనందున తనలో తాను బాధపడుతూ ఉండేదని తెలిపారు. బుధవారం రాత్రి 11 :30 నిమిషాల సమయంలో ఇంట్లో చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదని అన్నారు. ఎండుగుల శేఖర్ భూమిలో ఉన్న టేకు చెట్టుకు పాలిస్టర్ చీరతోఉరి వేసుకుని చనిపోయి వేలాడుచున్నది అని తెలిపారు. మృతురాలి భర్త రాములు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# గుడిసెలు ఉన్న గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు

**- కామారం తండాలో గుడిసెలను గుర్తిస్తున్న అధికారులు**



**చిన్నశంకరంపేట, జులై 2(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కామారం తండాలో ఈరోజు ఇంటింటికి తిరిగి గుడిసెలను గుర్తిస్తున్న ఎంపీడీవో దామోదర్ కామారం తండా సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ పద్మ వార్డ్ మెంబర్లు సర్పంచ్ మాట్లాడుతూ, ఈ పథకం పేదలకు వరం లాంటిదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్న కృషివలనే తాండల అభివృద్ధికి బాటలు వేస్తున్నారని తెలియజేశారు మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతు భరోసా నిధుల విడుదల పట్ల హర్షం



**నారాయణపేట, జూలై 2(జనంసాక్షి):** రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా నిధులను సకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు నారాయణపేట శాసనసభ్యులు చిట్టెం పర్ణికా రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ కుంభం శివకుమార్ రెడ్డికి నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ తరఫున పట్టణ అధ్యక్షుడు కర్రే వెంకటేష్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్న రైతు భరోసా పథకం రైతులకు ఆర్థిక అండగా నిలుస్తోందనీ అన్నారు. ఈ నిధులు సకాలంలో అందడంతో రైతులు వ్యవసాయ పనులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించ గలుగుతు న్నారని ఆయన పేర్కొన్నారు. నారాయణపేటలోని ప్రతీ రైతుకు కూడా ఈనెల 15 తేదీ లోపు రైతు భరోసా నిధులు ఖాతాలలో జమ చేస్తారనీ, రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెంకటేష్ గౌడ్ తెలిపారు. రైతుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అధినాయ కత్వానికి నారాయణపేట ప్రజల తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగాలని వెంకటేష్ గౌడ్ ఆకాంక్షించారు.

# నూతన మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ సన్మానం



**పెబ్బేరు, జూలై 2 (జనంసాక్షి):** పెబ్బేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గణేష్‌కు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వి.దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ సౌజన్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పెబ్బేరు పట్టణం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలని, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, వనపర్తి రోడ్ రహదారుల అభివృద్ధి వంటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దిలీప్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కమిషనర్ పూర్తి స్థాయిలో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ సౌజన్య మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఉంటాయి.

# పలుస శంకర్ గౌడ్

# జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా



**శ్రీరంగాపూర్, జూలై 2 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ దేవత పెద్దమ్మ తల్లి గుడిలో విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు. ఈ పలుస శంకర్ గౌడ్ మట్లదుతు గ్రామ ప్రజలు అందరు కలసి నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి గుడి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు మనందరి మీధ ఉంతాయాని శంకర్ గౌడ్ అన్నారు. రాజకీయాలకు అతితంగా పాల్గొంటున్నా ప్రజలు అందరం గ్రామాభివృద్ధి కోసం పనిచేద్దాం అన్నారు. గుడి నిర్మాణంలో కృషి చేస్తున్న గ్రామ పెద్దలను శంకర్ గౌడ్ అభినందించారు. ఈథే విధంగా గ్రామాములో ఐక్యత కోనసాగాలాని పలుస శంకర్‌గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిరీష మద్దిలేటి,గ్రామ పెద్దల్లు ఎల్లస్వామి, కూర్మన్న, యెంకన్న, బాబు, వెంకట్రామ రెడ్డి, రాములు, నాగమణి, గోపాల్, నర్సమ్మ, కుమ్మరి నారాయణ ,మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అమరచింత లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులుగా రామలక్ష్మారెడ్డి



**అమరచింత, జూలై 2 (జనంసాక్షి):** అమరచింత లిఫ్ట్ ఇరిగేషన్ లబ్ధిదారుల సంఘ అధ్యక్షులుగా రామలక్ష్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని లిఫ్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటేష్ అన్నారు, ఈ సందర్భంగా గురువారం కొత్త యూనియన్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు, అమరచింత లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులుగా గత 20 సంవత్సరాల నుండి రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో రైతులకు పంటలకు నీరును అందిస్తూ రైతుల శ్రేయస్సు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన సౌజన్య రెడ్డి గారిని ఘనంగా వీడ్కోలు పలుకుతూ సన్మానించారు, సౌజన్య రెడ్డి గారి సేవలను రైతులు ,యూనియన్ సభ్యులు పలువురు అభినందించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుధాకర్, కోశాధికారి కావలి రాజు, కావలి శ్రీనివాసులు, రంగన్న, ఆశన్న, నరసింహ, నారాయణ పాల్గొన్నారు.

## ఓటు హక్కును కాపాడుకోవాలి : డాక్టర్ డికె.స్నిగ్ధరెడ్డి



**మల్దకల్, జూలై 2(జనంసాక్షి):** మండల పరిధిలోనిపాల్వాయి గ్రామంలో గురువారం బిజెపి నాయకుడు పాల్వాయి రాముడు అధ్యక్షతన ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికిజిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా చనిపోయినవారు, ఇల్లు మారినవారు, డబల్ ఎంట్రీల పేర్లను తొలగించి 18 ఏళ్లు నిండిన అర్హులైన పతి భారతీయుడిని ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. ఈనెల ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు.ప్రతి అరుదైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఎలు అప్రమంతంగా పనిచేయాలని సూచించారు. నిజమైన ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకటరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, వాసురెడ్డి, పసులరామకృష్ణ, గోకారి,గంగాదర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన

**- సొసైటీ ఛైర్మన్ చిన్నారపు ప్రభాకర్ ఆధ్వర్యంలో...**



**కొల్చారం, జూలై 2(జనంసాక్షి):** సహకారం ద్వారా అభివృద్ధి, సహ కారం ద్వారా శ్రేయస్సు అంత ర్జాతీయ సహకార వారోత్సవాలు పురస్కరించుకొని కొల్చారం మండ లంలోని వరిగుంతం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ చిన్నారపు ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలని ఛైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ చిన్నారపు రాములు, సొసైటీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, కంప్యూటర్ ఆపరేటర్ కమ్మరి సాయి, సొసైటీ కార్యాలయం అటెండర్ చిన్నారపు రాజు, గ్రామ పెద్దలు చాకలి ఏసు, జంగారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**- ముఖ్యఅతిథిగా పాల్గొననున్న బిచ్కుంద ఆశ్రమ పీఠాధిపతి సోమయప్ప మహారాజు**

**రేగోడ్,జూలై02(జనంసాక్షి):** మెదక్ జిల్లా రేగోడు మండల పరిధిలోని జగిర్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ మందిర నిర్మాణంలో భాగంగా నేడు (గురువారం) విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా బీచ్కుంద ఆశ్రమ పీఠాధిపతి సోమయ్యప్ప మహారాజు పాల్గొంటున్నారని తెలిపారు. ఆలయం వద్ద మూడు రోజుల నుంచి పురోహితులచే వేదమంత్రాలు, ప్రత్యేక పూజలు, హోమం, అఖండ దీపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని నేడు నిర్వహించబోయే కార్యక్రమానికి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# కొడుకుకు ఏమాత్రం తీసిపోని కుమార్తె..!

- తండ్రికి స్వయంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన అర్చన
- గండీడ్ మండలంలో హృదయాలను కదిలించిన ఘటన..
- ఆడపిల్ల కూడా అన్ని బాధ్యతలు నిర్వర్తించగలదు అని చాటిన యువతి



**గండీడ్, జూలై 02 (జనంసాక్షి):** సమాజంలో మారుతున్న ఆలోచన లకు అద్దం పట్టే ఘటన మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామంలో చోటుచేసుకుంది.ఆడపిల్ల అయితేనేం..కొడుకుతో సమానమే అనే మాటను చేతల్లో నిరూపిస్తూ..ఓ కుమార్తె తన తండ్రికి స్వయంగా అంతిమ సంస్కారాలు నిర్వహించి.అందరి ప్రశంసలు అందుకుంది.వెన్నచేడ్ గ్రామానికి చెందిన వెంకటరమణ (42) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు కుమారులు లేకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన ఆయన ఏకైక కుమార్తె అర్చన ధైర్యంగా ముందుకొచ్చింది. తండ్రి చివరి ప్రయాణంలో తానే బాధ్యత వహిస్తానని కుటుంబ సభ్యులకు తెలియజేసి, హిందూ సంప్రదాయాల ప్రకారం తండ్రి చితికి స్వయంగా నిప్పుపెట్టి అంతిమ సంస్కారాలు నిర్వహించింది.అర్చన చూపిన ధైర్యం,తండ్రిపట్ల ఆమెకు ఉన్న అపారమైన ప్రేమ, బాధ్యతాభావం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేశాయి.

సంప్రదాయాలకు అతీతంగా ఆమె తీసుకున్న నిర్ణయాన్ని గ్రామస్థులు, బంధువులు అభినందించారు.కుమార్తెలు కూడా కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగలరని,తల్లిదండ్రులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తారనే సందేశాన్ని అర్చన తన చర్యతో సమాజానికి చాటి చెప్పిందని పలువురు పేర్కొన్నారు. ఈఘటన స్థానికంగా చర్చనీ యాంశంగా మారగా, మారుతున్న సామాజిక విలువలకు ఇది నిదర్శనమని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా ముగిసిన ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం

- ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట : ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- దైవచింతనతోనే మానసిక ప్రశాంతత : తల్లోజు ఆచారి



**ఉర్కొండ, జూలై 02, (జనంసాక్షి):** దైవచింతనతోనే మానవునికి మానసిక ప్రశాంతత లభిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఇప్పపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్తులందరూ కలిసి ఇంత అద్భుతమైన ఆలయాన్ని నిర్మించు కోవడం అభినందనీయం. శ్రీ ఆంజనేయ స్వామి అనుగ్రహంతో గ్రామం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నా. ప్రతి ఒక్కరూ ధర్మ మార్గంలో నడుచుకుంటూ దైవచింతన అలవర్చు కోవాలి అని అన్నారు.గ్రామ సర్పంచ్ బెక్కెర సునీత రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను, భక్తులను ఎమ్మెల్యే అభినందించారు.

అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. వందలాది మంది భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. ముగింపు కార్యక్రమానికి ఆమన్ గల్ మున్సిపల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము హాజరై ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగ్యరాణి శివ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం

- కంసానిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సమస్యలపై సర్వే అధ్యయనం
- మెరుగైన వసతులు విద్యార్థుల హక్కు: ఎస్ఎఫ్ఐ
- యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, పీటీ టీచర్, మరుగుదొడ్లు, అల్పాహారం కల్పించాలని డిమాండ్







**ఉప్పునుంతల, జూలై 2 (జనంసాక్షి):** కంసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే అధ్యయనం నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చింతల నాగరాజు గురువారం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభమై చాలా రోజులు గడిచినా విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫాంలు అందజేయలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు క్రీడా శిక్షణ అందించేందుకు పీటీ టీచర్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే ఆ పోస్టును భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా, పాఠ్యపుస్తకాలు విద్యార్థుల అవసరాలకు సరిపడా అందలేదని, మరుగుదొడ్లు తగిన సంఖ్యలో లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల వెనుక భాగంలో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నందున వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే, పాఠశాల స్వీపర్‌కు కేవలం రూ.3,000 మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని, దీనిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సర్వే కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ స్కూల్ అధ్యక్షుడు అరవింద్, కార్యదర్శి ఆకాష్, ఉపాధ్యక్షుడు సిద్ధు, సహాయ కార్యదర్శి శివకుమార్, భరత్, కమిటీ సభ్యులు జాహ్నవి, నందిని భాయ్, కృష్ణవేణి, రమ్యశ్రీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో 90.99 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి

**- జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్**



**గద్వాల నడిగడ్డ, జులై 2 (జనంసాక్షి);** జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ మేరకు జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం కొనసాగుతోందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 90.99 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. బూత్‌స్థాయి అధికారులు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు పూర్తి,సరైన వివరాలతో నింపి సంబంధిత బీఎల్‌వోలకు తిరిగి అందించేలా ప్రజలను చైతన్యపరచాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి,ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. జూన్ 25వ తేదీ నుంచి జూలై 24 వరకు బూత్‌స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు.

జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసి,సెప్టెంబర్ 28 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, వాటి పరిశీలన అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారి మంజుల, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గోలపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి డిజిటల్ కష్టాలు

**- నెట్‌వర్క్ లేక వెంటిలేటర్‌పై ఫోన్**



**మక్తల్, జూలై 02 (జనంసాక్షి):** సాంకేతిక రంగంలో ప్రపంచం శరవేగంగా దూసుకుపోతున్నప్పటికీ, కొన్ని గ్రామాలకు మాత్రం కనీస మొబైల్ నెట్‌వర్క్ సౌకర్యం అందకపోవడం విచారకరం. మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గోలపల్లి గ్రామంలో ప్రస్తుతం నెట్‌వర్క్ సమస్య అత్యంత జఠిలంగా మారింది. గ్రామంలో జియో, ఎయిర్‌టెల్ సహా ఏ ఇతర ప్రముఖ నెట్‌వర్క్‌లకు సంబంధించిన సిగ్నల్స్ సరిగ్గా రాకపోవడంతో స్థానికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ముఖ్యంగా ఈ నెట్‌వర్క్ లేమి గోలపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శాపంగా మారింది. ప్రభుత్వం ఒకవైపు డిజిటల్ విద్యను ఎంతగానో ప్రోత్సహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కనీస సదుపాయాలు కరువయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ పాఠాలు బోధించడానికి, అలాగే ప్రభుత్వానికి సంబంధించిన ఎఫ్.ఆర్.ఎస్, యు-డైస్ వంటి ఆన్‌లైన్ పనులను పూర్తి చేయడానికి ప్రతి రోజూ తీవ్ర అవస్థలు పడుతున్నారు.

తరగతి గదిలో అస్సలు సిగ్నల్స్ రాకపోవడంతో, ఆయన నిత్యం క్లాస్ రూమ్ వెంటిలేటర్ కిటికీ పైకి ఎక్కి, ఫోన్‌ను అక్కడ ఉంచి ఎలాగోలా సిగ్నల్ పట్టుకుంటున్నారు. అలా నెట్‌వర్క్ కనెక్ట్ అయిన తర్వాతే విద్యార్థులకు డిజిటల్ పాఠ్యాంశాలను స్క్రీన్‌పై ప్రదర్శించగలుగుతున్నారు. కనీస సౌకర్యం లేకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇలా వినూత్నంగా, ఎంతో కష్టపడి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నియోజకవర్గ కేంద్రానికి ఇంత దగ్గరగా ఉన్నా తమ గ్రామానికి ఈ సిగ్నల్ కష్టాలు తీరకపోవడంపై గోలపల్లి గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, మొబైల్ నెట్‌వర్క్ సంస్థలు తక్షణమే స్పందించాలని వారు కోరుతున్నారు. గోలపల్లి గ్రామంలో అన్ని రకాల మొబైల్ నెట్‌వర్క్‌లు సరిగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా గ్రామంలో త్వరగతిన ఒక మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థుల అపూర్వ మేధాశక్తి వెలకట్టలేనిది

**- వికసిత్ భారత్ బిల్డదాన్ -2025 రాష్ట్రస్థాయి కాంపిటీషన్లో తూప్రాన్ గీత స్కూల్ విద్యార్థుల ప్రతిభ**

**- మహతి, కృత్తిక, రాజేష్ ఆశీష్ లు సంయుక్తంగా రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక**

**- విద్యార్థులను అభినందించిన అదనపు కలెక్టర్ నగేష్**




**మెదక్ బ్యూరో చీఫ్, జులై 2 (జనంసాక్షి):** వికసిత్ భారత్ బిల్డదాన్ – 2025 రాష్ట్రస్థాయి కాంపిటీషన్ లో ఆన్లైన్ లో నిర్వహించగా తెలంగాణ రాష్ట్రం నుండి మూడు ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక చేయగా అందులో ఒక ప్రాజెక్టు మన జిల్లాలోని గీతా స్కూల్ తూప్రాన్ విద్యార్థులు మహతి కృత్తిక, రాజేష్, ఆశీష్‌లు సంయుక్తంగా రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికై నందున గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో విద్యార్థులను అదనపు కలెక్టర్ నగేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభావంతులైన విద్యార్థుల వారి అపూర్వ మేధాశక్తి వెలకట్టలేనిది అన్నారు.

ప్రతిభా పాటవాలకు పదును పెట్టి ఆన్లైన్లో ప్రాజెక్టు తయారు చేసి జాతీయస్థాయికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. వీరికి 25వేల నగదు పురస్కారం అందజేయబడుతుందన్నారు ఇదే స్ఫూర్తితో మిగతా విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, సివిల్ సప్లై అధికారులు నిత్యానందం, జగదీశ్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దళిత వర్గాల్లో మరింత పట్టు సాధించాలి

**- రతంగ్ పాండురెడ్డి**



**నారాయణపేట, జూలై 2(జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలో దళిత వర్గాల్లో మరింత పట్టు సాధించి బిజెపిని పటిష్టం చేయాలని నూతనంగా నియమితులైన జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కృష్ణకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి సూచించారు.గురువారం ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ రతంగ్ పాండురెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన కృష్ణను రతంగ్ పాండురెడ్డి అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం కృష్ణ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడుగా నియమించినందుకు రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని దళిత వర్గాల్లో మరింత పటిష్టం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు సుగుర్ శారద ఎంపిక



**పెబ్బేరు, జూలై 2 (జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లాలో 3,4&5వ తేదీలలో జరగనున్న సబ్ జూనియర్ గర్ల్స్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్‌కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూగూర్లో చదువుతున్న 8వ విద్యార్థిని జి.శారద ఎంపిక చేశారు. వనపర్తి జిల్లా సబ్ జూనియర్ గర్ల్స్ ఫుట్బాల్ జట్టుకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ వెంకటరమణ తెలిపారు. ఇట్టి ఎంపికలను గ్రా.జీ్రా క్యాంప్ పెబ్బేర్ ఫుట్బాల్ క్రీడా మైదానంలో జూలై 1 న జరిగాయని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎండి షబ్బీర్ తెలియజేశారు. క్రీడాకారిణి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. ఫుట్బాల్ క్రీడాకారులకు స్థానికులు కే కృష్ణ కుమార్ రెడ్డి కేఎల్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి ఎంతో మది విద్యార్థులకు స్ఫూర్తిదాయకమయ్యారు. ఇప్పటికే చాలామంది విద్యార్థులు ఫుట్బాల్ పోటీల్లో రాణిస్తున్నారు.

# ధన్వాడ జెడ్పీ బాలుర పాఠశాలకు 150కి పైగా అడ్మిషన్లు

**ధన్వాడ, జూలై 2 (జనంసాక్షి):** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడలో 2026-27 విద్యా సంవత్సరానికి 150కి పైగా నూతన విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు, మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు, గ్రామ పెద్దలకు, ప్రజాప్రతినిధులకు, అలాగే కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట

**- పాల్గొన్న ఆమనగల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము**



**ఉర్కొండ, జూలై 02, (జనంసాక్షి);** దైవచింతనతోనే మానవునికి మానసిక ప్రశాంతత లభిస్తుందని అమంగల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఇప్పపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన కౌన్సిలర్ పాపిశెట్టి రాము మాట్లాడుతూ గ్రామస్తులందరూ కలిసి ఇంత అద్భుతమైన ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయం. శ్రీ ఆంజనేయ స్వామి అనుగ్రహంతో గ్రామం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నా. ప్రతి ఒక్కరూ ధర్మ మార్గంలో నడుచుకుంటూ దైవచింతన అలవర్చుకోవాలి అని అన్నారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులకు గ్రామ సర్పంచ్ బెక్కెర సునీత రాజశేఖర్ రెడ్డి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగ్యరాణి శివ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు శ్రీశైలం, నాగరాజు గౌడ్,సుందర్ రెడ్డి, మైసయ్య,, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# చేనేత ఎన్నికల నామినేషన్లు ప్రారంభం

**- మొదటి రోజు నామినేషన్లు జీరో**



**అమరచింత, జూలై 2 (జనంసాక్షి):** స్థానిక చేనేత సహకార సంఘం ఎన్నికల నామినేషన్లు గురువారం ప్రారంభమయ్యాయి, మొదటి రోజు ఏ పార్టీ నుంచి కూడా నామినేషన్ రాలేదు అని ఎన్నికల అధికారి ప్రసాద్ రావు అన్నారు, అమరచింతలో 9 మంది డైరెక్టర్లకు చేనేత సొసైటీకి 762 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు, మరో రెండు రోజులు నామినేషన్ గడువు ఉండడంతో ఆయా పార్టీ నాయకులు తమ అభ్యర్థుల కోసం ఎంపిక చేసుకుంటున్నారు.

## శేషంపల్లిలో పట్టపగలు దొంగతనం



**మల్దకల్, జులై 2(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామంలో గురువారము పట్టపగిలే దొంగలు ఇంట్లోకి చొరబడి భారీ ఎత్తున బంగారు నగలు దోచుకెళ్లారు. శేషంపల్లి గ్రామానికి చెందిన ధర్మన్న ఇంటికి తాళం వేసి పని నిమిత్తం బయటకు వెళ్లారు.అదును చూసి దొంగలు ఇంటికి ఉన్న తాళంను పగలగొట్టి బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారు ఒక లక్ష రూపాయలు నగదును దోచుకెళ్లారు.సంఘటన స్థలానికి పోలీసులు జాగిలాలతో తనిఖీలు చేపట్టారు.క్లూస్ టీం పోలీస్ సిబ్బంది ఎస్సై తనిఖీలు చేపట్టారు.

## బాధితులకు ఐదు లక్షల చెక్కు అందజేత



**మద్దూరు, జూలై 2 (జనంసాక్షి):** గత సవత్సరం మద్దూరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో తోక అనిత కరంట్ షాక్ తో మరణించినది. ఈరోజు కరంట్ డిపార్ట్మెంట్ క్లాహీమ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన ఐదు లక్షల చెక్కును తోక మోహన్ కు అంద చేసినారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీసర్పంచ్ వంచర్లరత్నమ్మ, బాలయ్య , కరంట్ డిపార్ట్మెంట్ఆపేరేటర్ కె. గుండప్ప, వి. అవినాష్ మరియు వార్డు మెంబర్ మరికేంటి వెంకట్, జి. రాధిక, మహిందర్, గ్రామ పెద్దలు మజీద్, బిచప్ప, బాలరాజ్ గౌడ్, అశోక, థమన్ అంజిప్ప, పాకిరప్ప, తలారి అశోక్ , మోనేష్, గౌస్ భోజప్ప, మొగులాప్ప, కాంతు, జనార్దన్, కనకప్ప శ్రీనివాస్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## నాగ్వార్‌లో ఇందిరమ్మ గృహాలు ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్



**రాయికోడు, జూలై 2, (జనంసాక్షి):** మండల పరిధిలోని ఇందిరమ్మ ఆదర్శ గ్రామంగా ఎంపికైన నాగ్వార్ గ్రామంలో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నరసింహులు పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ఇందిరమ్మ నూతన గృహాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ నాగ్వార్ గ్రామంలో చాలా గొప్పగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడం చాలా అభినంద నీయమన్నారు. ఈ సందర్భంగా అతిథులందరికీ లబ్ధి దారులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎ షరీఫ్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, సర్పంచులు గురుదాస్, చరణ్, సీనియర్ నాయకులు మహంకాళి, జ్ఞానేశ్వర్, జి విట్టల్, ఎం శివకుమార్, రాజకుమార్, ప్రవీణ్, పాండు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# రైతుల, శ్రమజీవుల హక్కుల కోసం పోరాడాలి




**అమరచింత జూలై 2(జనంసాక్షి):** మండలంలోని మార్క్స్ భవన్ లో సిపిఐ (ఎం-ఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా స్థాయి క్లాసులో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.కృష్ణ మాట్లాడుతూ దేశంలో గతంలో కాంగ్రెస్, నేడు బిజెపి పరిపాలించిన రైతుల, శ్రమజీవుల హక్కులు హరించబడుతున్నాయి. వాళ్ళ కష్టానికి ఫలితం దక్కట్లేదు అందుకే వాళ్ళ హక్కుల కోసం సమస్త ప్రజలందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వం రైతుల పండించిన పంటకి గిట్టుబాటు ధర చట్టం చెయడం లేదు. ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ మందుల ధరలు విపరీతంగా పెరుగుతున్న వాటిని అరికట్టడం లేదు వీటి ఫలితంగా రైతుల పెట్టుబడి భారం పెరిగిపోయి దేశంలో గిట్టుబాటు ధర రైతులు అనేకమంది చనిపోతున్న బిజెపి ప్రభుత్వానికి పరిపాలించే హక్కు లేదన్నారు.

కనీస వేతనాలు చట్టాల్ని అమలు చేయకుండా రోజుకి 170 రూపాయలు సరిపోతుందని బిజెపి సెంట్రల్ గవర్నమెంట్ తీసుకురావడం అంటేనే సమస్త కార్మిక వర్గాన్ని మోసగించడం. 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి ఉన్న హక్కుల్ని కనీస ప్రజలకు ఉపయోగపడే చట్టాలను రద్దుచేసి పెట్టుబడుదారులకు ధనవంతులకు ఉపయోగపడే కొత్త చట్టాల పేరుతో ముందుకొచ్చిన బిజెపి ప్రభుత్వానికి పాలించే హక్కు లేదన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని పని గంటలు తగ్గించాలని ఢిల్లీ,నోయిడా ప్రాంతంలో వేలాదిమంది ఫ్యాక్టరీ కార్మికులు తిరుగుబాటు చేసిన తీరు కార్మిక వర్గానికి ఆదర్శం అన్నారు. ఇప్పటికైనా పెట్టుబడిదారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కోటి ఉద్యోగాలు కూడా భర్తీ చేయని ప్రభుత్వం నిరుద్యోగులు ప్రశ్నిస్తే దేశద్రోహులను ముద్ర వేయడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి అధికారంకు వచ్చినంక కేంద్రం నిర్వహించే పరీక్షలు 17 పేపర్లు లీకైనవి అయినా నీట్ పేపర్ లీక్ అయితే ప దులమంది విద్యార్థులు చనిపోయిన కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు.

మతం పేరుతో దేశ ప్రజల్ని విడగొట్టి ఓట్లు దండుకొని అధికారం చేస్తున్న ప్రభుత్వం సర్ పేరుతో ప్రతిపక్ష ఓట్లు మైనార్టీ ఓట్లు దళిత ఓట్లు తీయడానికి సిద్ధమైంది ప్రభుత్వం అన్నారు.

అయోధ్య రామాలయంలో భక్తులు సమర్పించిన నిధులని దోచుకుంటే అక్కడ ప్రభుత్వం ఎందుకు వాళ్ళ హిందువులైనందుకా. వాళ్ళు కూడా నేరం చేశారనేది నిజం కదా. హిందువులకు ఒక నీతి, మైనార్టీలకు ఒక నీతియా అని ప్రశ్నించారు. ప్రజలు బిజెపి అనుసరిస్తున్న తప్పుడు విధాల ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెంకటేష్, హనుమంతు, సాంబశివుడు, గణేష్, డివిజన్ నాయకులు కే రాజన్న రాజు దేవదనం కొండారెడ్డి మస్లమని వివిధ మండలాలు ప్రేమ రత్నం ,సీతారాం, మారుతి, ఆశన్న, చింతలన్న, కోళ్ల వెంకటన్న, జి వెంకటయ్య, జిలాని, గీతాబాయి, కృష్ణవేణి, రాజ్ కుమార్, రాజు ,నిరంజన్ నరసింహ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి వేతనాలపై తెలంగాణ పై బిజెపి వివక్ష




**అమరచింత, జూలై 2 (జనంసాక్షి):** తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్. అజయ్ గురువారం నాడు జి యస్. భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు 2026-27 సంవత్సరంకు ఉపాధి కార్మికుల వేతనాలను కేంద్రం గెజిట్ ద్వారా ప్రకటించారని గుర్తు చెశారు. తెలంగాణలో అతి తక్కువగా 307నుంచి 308కి ఒక్కరూపాయి మాత్రమే పెంచారని ఆంధ్రప్రదేశ్ లో 307నుంచి 312కు హర్యానాలో అత్యంత ఎక్కువగా 409కి పెంచారాని విమర్శించ్చారు. కేరళ లో 401.కర్ణాటక 382.పంజాబ్ 360.తమిళనాడు లో 345కు పెంచారని వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ఘర్ అండ్ అజివిక కమిషన్. వీబిజిరాంజీ 18-12-2025న పార్లమెంట్ అమోదించిన బిజెపి.మహాత్మా పేరును ఉపాధి నుంచి తొలగించడం అన్నాయశీ అని దుయ్య బట్టారు. తెలంగాణ 54లక్షల జాబ్ కార్డ్స్ ఉన్నాయని ఒక కోటి 20లక్షల మంది జాబ్ కార్డులాల్లో పేర్లు నమోదు కబడ్డాయాని అన్నారు ప్రతి ఏడాది తెలంగాణ లో 20కోట్ల పనిదినాలు పొందుతున్నారని. దేశం లో కోట్లాది మంది కడుపు నింపుతున్న ఉపాధిని బిజెపి ఉసురు తీస్తున్నదని విమర్శించారు.. ఎమ్ జి ఎన్ ఆర్ జి యస్ 2014లో వామ పక్షాల మద్దతుతో యు పి ఎ. తీసుకొచ్చి కేంద్రం 90%.రాష్ట్రం 10%నిధులు బరిస్తే ప్రస్తుతం బిజెపి కేంద్రం 60%రాష్ట్రం 40%నిధులు భరించే విదంగా రాష్టాలపై పెనుభారం మోపడంతో రాబోయే రోజుల్లో ఉపాధి ని ఎత్తి వేసేందుకు కుట్ర జరుగుతుందని దుయ్యాబట్టారు. తెలంగాణ లో మేమే అధికారంలోకి వస్తామన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి కూలిలో మాత్రం అతి తక్కువగా వేతనాలు పెంచడం దారుణమాని విమర్శిం చారు. ఈ కార్యక్రమం లో అమరచింత మండలఅధ్యక్షులు కె శంకర్. ఎన్. రాజు.అరుణ్ నిశాంత్ డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధరల పట్టిక సూచిక ప్రతి ఫర్టిలైజర్ దుకాణాలలో ఉండాలి : ఏవో డాకేశ్వర్ గౌడ్



**వీపనగండ్ల, జూలై 3(జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు యూరియా పంపిణీని పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు "నా యూరియా బుకింగ్" యాప్ నేటి నుంచి ప్రారంభించినట్లు వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తెలిపారు. రైతులు ఇబ్బందులు లేకుండా యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు.

190 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, యూరియా పంపిణీ నిరంతర ప్రక్రియ కావడంతో ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. గురువారం యూరియా నిల్వ కనుక్కోవడానికి ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించారు. ప్రతి ఎరువుల దుకాణాలలో ధరల సూచికను కచ్చితంగా ప్రదర్శించాలని అన్నారు. రైతులు తమ మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. యాప్ వినియోగంలో లేదా బుకింగ్ సమయంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా వ్యవసాయ అధికారి ని సంప్రదించాలని తెలిపారు. ఎరువుల డీలర్లు తమ దుకాణాల ముందు యూరియా నిల్వ వివరాల బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు.చదువు రాని లేదా యాప్ ఉపయోగించలేని రైతులకు దుకాణాల్లో అందుబాటులో ఉన్న వాలంటీర్ల ద్వారా యూరియా బుకింగ్ చేయించి, అనంతరం ఎరువుల విక్రయాలు నిర్వహించాలని సూచించారు.

# పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం



**మల్దకల్, జూలై 2(జనంసాక్షి):** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారము జిల్లా అదనపు లోకల్ బాడీ కలెక్టర్ నర్సింగరావు పంచాయతీ కార్యదర్శుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకము మారి ఈనెల ఒకటో తేదీ నుండి విబి -జి రామ్‌జిగా ప్రారంభించారు.ఈ స్కీమ్ లో ఏయే పనులు చేపట్టాల్సిన వాటి పైన తెలియజేశారు.బిజ్వారం, అమరవాయి కార్యదరులపైన అడిగిన ప్రశ్నలకు సక్రమంగా సమాధానం చెప్ప నందుకు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ వచ్చేవారం సమావేశం ఏర్పాటు చేస్తానని అప్పుడు గ్రామంలో జరిగే పనుల గురించి అడుగుతాను సరిగ్గా సమాధానం చెప్పని వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి,ఎంపీఓ జాకీర్,ఏపీవో సుజాత, పంచాయతీ కార్యదర్శులు, టి ఏ,ఎఫ్ ఏ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి



**మెదక్, జూలై 02 (జనంసాక్షి):** మెదక్ పట్టణంలోని ఔరంగాబాద్‌కు చెందిన నాగన్నగారి పోతగౌడ్ కుమారుడు సంతోష్ గౌడ్ వివాహ వేడుక పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందమయం, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ భీమరి కిషోర్, నాయకులు చంద్రమోహన్ గౌడ్, గంజి నవీన్, తలారి సంతు, వడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ మున్సిపాలిటీని టీమ్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ అర్బన్ మేనేజ్మెంట్) సందర్శించారు



**మెదక్ మున్సిపాలిటీ జులై 02, (జనంసాక్షి):** మెదక్ పట్టణంలో కోతుల బెడద ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రజలతో, విద్యార్థులతో, యాత్రికులు మొదలగు ఇతరత్రా వారితో మాట్లాడి రీసెర్చ్ చేసి ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటే కోతుల సంచారం పట్టణంలో తగ్గుతుందో ఒక నివేదిక తయారు చేస్తారని, మున్సిపల్ కమిషనర్ తెలిపినారు. ఇందులో భాగంగా ఈ రోజు మెదక్ పట్టణంలో బ్రాహ్మణ వీధిలో గల దత్తాత్రేయ టెంపుల్ పరిసర ప్రాంతం ప్రజలతో, వెస్లీ స్కూల్ విద్యార్థులతో, చర్చికి వచ్చిన యాత్రికులతో, మెదక్ ఫోర్ట్‌ను సందర్శించిన టూరిస్టులతో మాట్లాడి కోతుల వలన ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. తదుపరి, ఘన వ్యర్థ పదార్థాల నియమావళి 2026 నియమాల అమలును ప్రజలలోకి ఎలా తీసుకెళ్లాల అనే విషయాన్ని కూడా కమిషనర్ వారితో చర్చించడం జరిగింది. తర్వాత, తడి చెత్తతో ఎరువు తయారు చేస్తున్న కంపోస్ట్ షెడ్ను సందర్శించి తడి చెత్తతో ఎరువు తయారీ విధానాన్ని NIUM టీమ్ వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గారు, NIUM టీమ్ బృందం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

**- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్**



**సదాశివపేట జూలై 3(జనంసాక్షి):** సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ అన్నారు. గురువారం పట్టణంలోని 16వ వార్డు గొల్లకేరిలో వార్డు ప్రజలకు గణన ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన స్త్రీ పురుషులందరూ తమ పూర్తి వివరాలను సర్ ఫామ్ లో నమోదుచేసి సంబంధిత అధికారులకు అందజేసి సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తప్పనిసరన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు సార్ ప్రక్రియలో పాల్గొని సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ మల్లీశ్వరి, శివకుమార్, మల్లేశం,చింతా ఆనంద్, మురళి గౌడ్, ఆదర్శ్ కుమార్, ఆకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల

# ఏఓ భోగేశ్వర్ సస్పెన్షన్ ఎత్తివేయాలి

**- చేర్యాల మండల రైతుల డిమాండ్**

**చేర్యాల, జూలై 02 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల వ్యవసాయ అధికారి (ఏఓ)గా విధులు నిర్వహిస్తున్న పులి భోగేశ్వర్ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని చేర్యాల మండల రైతులు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. బాధ్యతగల వ్యవసాయ అధికారిగా చేర్యాల పట్టణంలోని ఓ ఫర్టిలైజర్ షాపులో జరిగిన ఆరు వేల యూరియ బస్తాల కుంభకోణాన్ని వెలికి తీసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి పోలీస్ కేసు నమోదు చేశారు. ఈ విషయమై కొంత మంది ఆ శాఖ ఉన్నత అధికారులు షాప్ యజమానులతో కుమ్మక్కై మండల వ్యవసాయ అధికారి పై కక్షపూరితంగా వ్యవహరించి సిద్దిపేట మట్టి పరీక్ష కేంద్రానికి డిప్యూటేషన్ పంపి సస్పెండ్ చేయించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేసి యథావిధిగా చేర్యాల మండల వ్యవసాయ అధికారిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# తాతకు తలకొరివి పెట్టిన మనుమరాలు

**- ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆర్థికసాయం**



**చిన్నశంకరంపేట, జులై 2(జనంసాక్షి):** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో గురువారం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అసలుదారుడు రావణ పోయిన యాదగిరి గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డీఈ ధర్మ కుమార్, సాయి కిరణ్, ఏఈ వాసుదేవరావు, తోటి కార్మికులు తన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే రావణ బోయిన యాదగిరికి కుమారులు లేక పోవడంతో మనుమరాలు తలకొరివి పెట్టింది. ఈ చిన్నారి అగ్గిపెట్టడంతో పలువుర్ని కంటతడి పెట్టించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలక నాగరాజు, గ్రామ ఉపసర్పంచ్ రావణపోయిన మల్లేశం తోటి కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన



**వీపనగండ్ల, జూలై 3(జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని నాగార్లబండ తండా గ్రామపంచాయతీలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన గ్రామ సర్పంచ్ గోపి చేశారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షలు నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాత్లావత్ గోపి నాయక్ మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడుపుతూ నూతన భవనాలను మంజూరు చేయించినందుకు మంత్రి జూపల్లికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి నూతన గ్రామపంచాయతీ భవనం ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ భవనం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆర్. జయరాం,ఆర్.రాజు,ఆర్.భాస్కర్, ఆర్.హరిలాల్, కే. తులసిదాస్,.శంకర్, ఏఈ మస్తాన్కాం,ట్రాక్టర్ వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు వసతి గృహనిర్మాణంకు భూమి పూజ



**మల్దకల్, జూలై 2(జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు కర్నూలు పట్టణానికి చెందిన సజ్జన్ గాండ్ల గంగప్ప జ్ఞాపకార్థం సజ్జన్ గండ్ల రాజశేఖర్ బ్రదర్స్ రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే వసతిగృహ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద్ రావు,ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జోషిరమేష్ ఆచారి,రవిఆచారి, చంద్రశేఖరరావు,వాల్మీకి పూజారులు పూజలు నిర్వహించారు.అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాన్ని చిత్రపటాన్ని దాతలకు అందజేశారు.

# కల్లుగీత కార్మికుల భూములను కాపాడాలని తహసిల్దార్‌కు వినతి



**బెజ్జంకి,జూలై 2,(జనంసాక్షి):** మండల కేంద్రంలోని గ్రామ శివారులోని కల్లుగీత కార్మికుల సాగులో ఉన్న భూములను బినామీల పేరుతో పట్టా మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపి వేయాలని కోరుతూ కల్లుగీత కార్మికులు, గ్రామ పెద్దలు గురువారం తహసీల్దార్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందించారు. సర్వే నంబర్ 653లో సుమారు 2.27 ఎకరాల భూమిని ఎన్నో ఏళ్లుగా కల్లుగీత కార్మికులు వినియోగిస్తున్నప్పటికీ,కొందరు తప్పుడు ధ్రువపత్రాల ఆధారంగా భూమిపై హక్కులు సాధించే ప్రయత్నం చేస్తున్నారని వినతిలో పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి అక్రమ పట్టా మార్పులను అడ్డుకుని, అసలైన హక్కుదారుల ప్రయోజనాలను కాపాడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికులు,గ్రామ పెద్దలు,గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆరూరులో మొక్కల పంపిణీ



**సదాశివపేట, జూలై2 (జనంసాక్షి):** సదాశివపేట మండలం ఆరూరు గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం సర్పంచ్ నాయకోటి లావణ్య మధు గ్రామ ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, మొక్కల వల్ల ప్రాణవాయువు లభించి సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మ్యాదరి విటల్, పాలకవర్గ సభ్యులు టేకురి అంజయ్య, మన్నే నాగేష్ తదితరులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పుర్మ ఆగంరెడ్డి

**- చేర్యాల పట్టణ అధ్యక్షులుగా దాసరి శ్రీకాంత్**

**- ఎన్నికకు కృషి చేసిన నాయకత్వానికి కృతజ్ఞతలు**





**చేర్యాల, జులై 02 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. పట్టణ అధ్యక్షుడిగా దాసరి శ్రీకాంత్ రెండవసారి నియామకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్తామని, ఆమె ఎన్నికకు కృషి చేసిన జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూముకుంట ఆంక్షరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు వారిని శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఐఎంఏ

# జిల్లా అధ్యక్షులు డాక్టర్ కర్రోళ్ల ప్రభాకర్‌కు సన్మానం



**చేర్యాల జులై 02, (జనంసాక్షి):** చేర్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కర్రోళ్ల ప్రభాకర్‌ని జాతీయ వైద్యుల దినోత్స వం సందర్భంగా ఆలేరు పట్టణం అర్పిత నర్సింగ్ హోమ్‌లో దైవసేవకులు పి. ప్రభుదాస్, గురుబ్రహ్మ అవార్డు గ్రహీత పాకాల క్రిస్టఫర్, దళిత రత్న అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్ కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. వారు మాట్లాడుతూ.. వైద్య వృత్తిలో ఎంతోమందికి వైద్య సేవలు అందిస్తూ దాదాపు 70 నుంచి 80 గ్రామాలలోని అనారోగ్య సమస్యలు ఉన్న వారందరికీ ఆప్యాయతగా ప్రేమతో పలకరించి ఆ విధంగానే సమాజసేవలో గాని ఆధ్యాత్మిక సేవలో కానీ చాలా ఉత్సాహంతో అనేకమంది యొక్క హృదయాల్లో వీరు నిండి పోయారు. ముందున్న కాలంలో ఇంకా ఎక్కువగా సేవలు చేయాలని అని అన్నారు.

## ఉపాధి వేతనాలపై తెలంగాణకు కేంద్రం అన్యాయం

తెలంగాణ 54లక్షల జాబ్ కార్డ్స్ ఉన్నాయని ఒక కోటి 20లక్షల మంది జాబ్ కార్డులాల్లో పేర్లు నమోదు కబడ్డాయాని అన్నారు ప్రతి ఏడాది తెలంగాణ లొ 20కోట్ల పనిదినాలు పొందుతున్నారని. దేశం లొ కోట్లాది మంది కడుపు నింపుతున్న ఉపాధిని బిజెపి ఉసురు తీస్తున్నదని విమర్శిం చారు.. ఎమ్ జి ఎన్ ఆర్ జి యస్ 2014లొ వామ పక్షాల మద్దతుతో యు పి ఎ. తీసుకొచ్చి కేంద్రం 90%.రాష్ట్రశీ 10%నిధులు బరిస్తే ప్రస్తుతం బిజెపి కేంద్రం 60%రాష్ట్రశీ 40%నిధులు భరించే విదంగా రాష్టాలపై పెను భారం మోపడం తో రాబోయే రోజుల్లో ఉపాధి ని ఎత్తి వేసేందుకు కుట్ర జరుగుతుందని దుయ్యాబట్టారు. తెలంగాణ లొ మేమే అధికారం లోకి వస్తా మన్న బిజెపి ఉపాధి కూలిలో మాత్రం అతి తక్కువగా వేతనాలు పెంచడం దారుణమాని విమర్శించారు.ఈ కార్యక్రమం లొ అమరచింత మండలఅధ్యక్షులు కె శంకర్. ఎన్. రాజు. అరుణ్ నిశాంత్ డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

**- విధుల యందు బాధ్యతరాహిత్యం, క్రమశిక్షణ చర్యలు**

**- జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య**

**మెదక్ బ్యూరో చీఫ్, జులై 2 (జనంసాక్షి):**

నిబంధనలకు విరుద్ధంగా ఖాళీ స్థలానికి యాజమాన్య ధృవ పత్రం , ఇంటి నెంబరు ఇచ్చి,అసెస్మెంట్ చేసిన పంచాయతీ కార్యదర్శులను సస్పెన్షన్ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ గతంలో శంకరంపేట (ఆర్) గ్రామ పంచాయతీలో వివాదం గల స్థలంలో సరియైన లింక్ డాక్యుమెంట్లు, స్థల పరిశీలన చేయకుండా ఇంటి నిర్మాణమునకు పర్మిషన్ ఇచ్చుటలో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించుటలో విఫలమైనందున. . పంచాయతీ కార్యదర్శులు ఆర్ .సంతోష్ కుమార్, సి హెచ్ ప్రదీప్ కుమార్ లను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయనైనదని తెలిపారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ప్రస్తుత కార్య స్థానాలు విడిచి వెళ్లరాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# జిల్లా మార్పే లక్ష్యంగా మోకాళ్లపై నిరసన

**- 17వ రోజుకు చేరిన అఖిలపక్ష దీక్ష**



**రేవల్లి జూలై 02 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా మార్పును సాధించాలనే డిమాండ్‌తో అఖిలపక్ష ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష 17వ రోజుకు చేరుకుంది. గురువారం రాత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష శిబిరం దగ్గర అఖిలపక్ష నాయకులు మోకాళ్లపై కూర్చుని వినూత్న రీతిలో తమ నిరసనను తెలియజేశారు. అఖిలపక్ష అధ్యక్షుడి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ' రిలే నిరహార దీక్ష' కు వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు. దీక్షా శిబిరంలో ప్రసంగించిన నేతలు, తమ ప్రధాన డిమాండ్ అయిన జిల్లా హోదా సాధించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన జిల్లా మార్పుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మోకాళ్లపై నిరసన ద్వారా ప్రభుత్వం మెడలు వంచుతామని దీక్షలో పాల్గొన్న నేతలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలి

**- రబీ యాసంగి 2022-23 టెండర్ ధాన్యానికి సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలి**

**- అదనపు కలెక్టర్ నగేష్**





**మెదక్ బ్యూరో చీఫ్, జులై 2 (జనంసాక్షి):** రబీ యాసంగి 2022--23 సీజన్‌కు సంబంధించిన టెండర్ ధాన్యం అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానందం, జిల్లా మేనేజర్ జగదీష్ , స్టేట్ విజిలెన్స్ డీఎస్పీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రబీ యాసంగి 2022--23 సీజన్‌కు సంబంధించిన టెండర్ ధాన్యం పెండింగ్ అంశాలు బకాయిల వసూళ్లు మరియు తదుపరి చర్యలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ సంబంధిత రైస్ మిల్లర్లు ఎవరైనా ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు ఉంటే వాటిని ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తిగా చెల్లించాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యం వహించిన లేదా ప్రభుత్వ ఆదేశాలను పాటించని రైస్ మిల్లర్లపై సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకోసం జిల్లా మహాసభ



**- ఈ నెల 9 న సంగారెడ్డి జిల్లా మహాసభ**

**- టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే పైసల్**

**సంగారెడ్డి బ్యూరో, జూలై 2(జనంసాక్షి):**

జర్నలిస్టుల హక్కుల సాధనకోసం జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే పైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ తెలిపారు.

టియుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా మహాసభను ఈనెల 9న సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించనున్న సందర్భంగా గురువారం సమీక్ష సమావేశం నిర్వహించి మహాసభ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా పైసల్ మాట్లాడుతూ... జర్నలిస్టుల ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు.

జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ... ప్రింట్, ఎలక్ట్రానిక్, ఉర్దూ పత్రికలు, కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల సంక్షేమం కోసం సంఘం కృషి చేస్తోందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు సాధించేందుకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. మహాసభ నిర్వహణకు వివిధ కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నందున అన్ని మండలాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాసభకు సంబంధించిన ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు.

సమావేశంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్ధిక్, కోశాధికారి మసూద్ , టియూడబ్ల్యూజే ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రమత్తంగా ఉండాలి

**- జిల్లాలో శానిటేషన్ ఆక్టివిటీ పగడ్బందీగా అమలు కావాలి**
**- దోమలు పుట్టకుండా , కుట్ట కుండా లార్వాలను నిర్మూలించాలి**
**- హైరిస్క్ గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా ముందస్తు ప్రణాళిక**
**- ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రాణరక్షక మందులన్నింటినీ అందుబాటులో ఉంచాలి**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ బ్యూరో చీఫ్, జులై 2 (జనంసాక్షి):** రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తు పటిష్ట కార్యచరణ రూపొందించాలని, అంటు వ్యాధులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాలు నందు వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ , అధికారులతో పరిసరాల పరిశుభ్రత వ్యాధుల నిర్మూలనే ధ్యేయంగా సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని వాతావరణం మారినప్పుడల్లా ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తాయి కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ తో పాటు లైన్ డిపార్ట్మెంట్స్ అలెర్ట్ గా వుండాలని అన్నారు. ఈ నాలుగు నెలలు మెడికల్ క్యాంప్స్ నిర్వహించాలని, ఫీవర్ సర్వే చేపట్టాలని సూచించారు. డెంగ్యూ పట్ల ప్రజల్లో ఉన్న భయాలను దూరం చేయాలని , నిరంతరం ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని, తెలిపారు. మురికి కాల్వలు లేకుండా చూడాలని , దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూడాలని , డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు ముఖ్యంగా శానిటేషన్ డ్రైవ్ పర్ఫెక్ట్ గా చేయాలని, ప్రజలకు వ్యాధులు రాకుండా కాపాడాలని, వ్యాధులు వస్తే నిర్ధారణ పరీక్షలు నిర్వహించి తక్షణమే చికిత్స అందించాలని , తెలిపారు. డాక్టర్లు ప్రజలకు అందుబాటులో వుండాలని , ఆహారం, శుభ్రమైన మంచినీరు , వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన , నివారణ మరియు చికిత్సలను ఆలస్యం లేకుండా చేయాలని , వెల్లడించారు. జూలై 13 నాడు నేషనల్ డీ వార్మింగ్ ప్రోగ్రాం ( జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ) సంధర్భంగా ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, . చెప్పారు.లైన్ డిపార్ట్మెంట్స్ కలిసి ప్రోగ్రాం సక్సెస్ చేయాలని , మాపప్ ప్రోగ్రాం 20 నాడు నిర్వహించాలని .తెలిపారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని , మందులను , వ్యాక్సిన్ లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణకు. వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ, సమిష్టి కృషితో పటిష్ట ప్రణాళికతో ముందు చూపుతో వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ , డి.సి.హెచ్.ఎస్. డా. శివ దయాళ్, జిల్లా విద్యా శాఖాధికారి, రాజు, డి.డబ్లు.ఓ, హేమ భార్గవి ,డి.పి.ఓ, యాదయ్య, డి.పి.అర్.ఓ, రామచంద్ర రాజు, డిప్యుటి డి.ఎం.హెచ్.ఓ



డా,సృజన , డా.జయమాలిని,ప్రోగ్రాం అధికారులు డా.నవ్య , డా.హరి ప్రసాద్ , డా.జయశ్రీ, నర్సాపూర్, తూప్రాన్ , రామాయణం పేట్ , మెదక్ మునిసిపల్ కమిషనర్లు , పి.హెచ్.సి.మెడికల్ ఆదిసర్లు, ఎం.ఎల్.హెచ్.పి.లు , సూపర్వైజర్లు ఎంపీలు తదితరులు పాల్గొన్నారు .

### కల్వకుర్తిలో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన.. ?

## జనసంద్రంగా మారిన ఆశీర్వాద సభ

**- ప్రజాపాలన ప్రగతి ముగింపు సభకు పోటెత్తిన ప్రజలు**
**- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం - ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**
**- పాల్గొన్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు**

**కల్వకుర్తి,జూలై 2,(జనంసాక్షి):**



కల్వకుర్తి పట్టణం గురువారం కాంగ్రెస్ శ్రేణుల జయజయధ్వానాలతో మారుమోగింది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నెల రోజులుగా నిర్వహించిన "ప్రజాపాలన ప్రగతి" కార్యక్రమానికి ముగింపుగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఆశీర్వాద సభకు ప్రజలు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సభా ప్రాంగణం నిండిపోవడంతో పాటు పరిసర ప్రాంతాలన్నీ కాంగ్రెస్ జెండాలు, బ్యానర్లు, నినాదాలతో సందడిగా మారాయి. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు,అభిమానులు, ప్రజలతో కల్వకుర్తి పట్టణం జనసంద్రాన్ని తలపించింది.సభలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ,ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేద కుటుంబాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలను రూపొందించామని పేర్కొన్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి, తాగునీటి వసతులు, విద్యా సంస్థల బలోపేతం, రైతులకు అవసరమైన సదుపాయాలు, పేదలకు గృహాల నిర్మాణం వంటి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళు ్లు, గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ విస్తరణ, మహిళా సాధికారత, స్వయం ఉపాధి పథకాలు, యువజన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొస్తున్నాయని నాయకులు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.సభకు హాజరైన కార్యకర్తలు నాయకులకు ఘన స్వాగతం పలికారు. డప్పులు, కోలాటాలు, నినాదాలతో సభా ప్రాంగణం సందడిగా మారింది. మహిళలు, యువత, రైతులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడం సభ విజయానికి నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎంపీ,ఎమ్మెల్యేలు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల స్థాయి నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,మహిళా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజల అపూర్వ స్పందనతో కాంగ్రెస్ ఆశీర్వాద సభ ఘన విజయంగా నిలిచిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులతో తల్లి కొడుకుల బలవన్మరణం





**మెదక్ బ్యూరో చీఫ్, జులై 2 ( జనంసాక్షి):** ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక తల్లీ కొడుకులు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మెదక్ జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం ముత్తాయి కోటలో గురువారం రోజున చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... నిజామాబాదు జిల్లా కు చెందిన భారతి (62), శ్రీకాంత్ (42)లు బ్రతుకు దెరువు కోసం గత కొన్నేళ్లు హైదరాబాద్ తో పాటు మెదక్ పట్టణంలో జీవనం కొనసాగించారు. మెదక్ లో ఇంటి అద్దెతో పాటు పోషణ ఖర్చులు ఎక్కువ అవుతున్నాయని గత సంవత్సర కాలం నుండి హవేలి ఘన్పూర్ మండలం ముత్తాయకోటలో తమ బంధువులు ఉన్నారని అక్కడకి మారారు. ఈ తరుణంలో తల్లి భారతికి గతనెల పక్షవాతం రావడంతో మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అనంతరం ఇంటికి చేరుకున్నపటి నుండి తల్లి భారతికి సేవలు చేయడంతో పాటు రోజు పనికి వెళ్లలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని గురువారం తల్లీ కొడుకులు తనువు చాలించారు. శ్రీకాంత్ కు గతంలో పెళ్ళి అయింది కానీ, కుటుంబ కలహాలతో భార్య నుండి దూరంగా ఉంటున్నాడు. మృతుడు శ్రీకాంత్ కు ఇద్దరు చెల్లెల్లు వారిద్దరి పెళ్లిళ్లు అయ్యాయి. కేవలం తల్లీ కొడుకులు మాత్రమే నివాసం ఉంటున్నారు. సమాచారం తెలుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసి మృత దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రి కి తరలించారు.

## గ్రామ ప్రజాప్రయోజనాల కోసం
## గ్రామ పంచాయతీ తీర్మానం మేరకే గుడిసె తొలగింపు

**- మాచవరం సర్పంచ్ దాసరి సాంబశివరావు వెల్లడి**



**మెదక్ బ్యూరో చీఫ్, జులై 2 (జనంసాక్షి):** ప్రజాప్రయోజనాలకు కోసం గ్రామంలో పాత నిర్మాణలను తొలగింపు చేస్తున్నామని మాచవరం సర్పంచ్ దాసరి సాంబశివరావు వెల్లడించారు. మెదక్ మండలం మాచవరం గ్రామంలో ఇటీవల జరుగుతున్న పాత నిర్మాణాలను తొలగించిన విషయంపై ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రామంలో వస్తున్న ఆరోపణలను వస్తున్న ఆరోపణలు లు ఖండించారు. నాకు గ్రామాభివృద్ధి ధ్యేయం మని ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళుతమని అన్నారు. గ్రామ పంచాయతీ తీర్మానం మేరకే ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో శిథిలావస్థకు చేరిన పాత గడ్డి నిర్మాణాన్ని గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం తొలగించినట్లు ఆయన వెల్లడించారు. ఆ స్థలంలో గ్రామ పంచాయతీ ఆదాయం పెరిగేలా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

గ్రామాభివృద్ధి పనులను కొందరు కాంగ్రెస్ నాయకులు ఆటంకం ప్రదిగిస్తున్నారని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని దీనికి సరైన సమాధానం త్వరలోనే ఇస్తానని పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగానే ప్రజల సంక్షేమం మేరకు గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, చెప్పారు. గ్రామ అభివృద్ధి కోసం పారదర్శకంగా తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు వాస్తవాలను గుర్తించి అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి సాంబశివరావు కోరారు.